కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు

భూ నిర్వాసితుల టౌన్‌షిప్ ఏర్పాటుకు చర్యలు

పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు

ఖిలావరంగల్, జూలై 11: కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు భూ నిర్వాసితుల టౌన్‌షిప్ ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, కలెక్టర్ సత్య శారదాదేవి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం టెక్స్‌టైల్ పార్కు, ఎయిర్‌పోర్టు, జాతీయ రహదారుల భూసేకరణ పురోగతిపై గురువారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. భూములు కోల్పోతున్న రైతులతో మానవీయ కోణంలో ఆలోచించి అధిక ధర చెల్లించాలన్నారు. గ్రామసభలు ఏర్పాటు చేసి భూ నిర్వాసితులతో చర్చించి పరిహారం గరిష్ఠంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెక్స్‌టైల్ పార్కుకు భూములు అప్పగించిన నిర్వాసితులకు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లు టౌన్‌షిప్ ఏర్పాటు చేసి వసతులు కల్పించాలన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ దుర్గాప్రసాద్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ అజ్మీరా స్వామి, ఈఈ సునీత, ఆర్‌అండ్‌బీ అధికారి జితేందర్‌రెడ్డి, ఎయిర్‌ఫోర్స్ అధికారులు తులసి, నటరాజ్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

పాఠశాల భవనాలు త్వరలోనే పూర్తి చేస్తాం

పాఠశాల ఆవరణను పరిశీలిస్తున్న బాలకృష్ణ

చెన్నారావుపేట, జూలై 10: ఉప్పరపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేస్తామని మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ అన్నారు. గురువారం ఆయన పాఠశాలను పరిశీలించారు. అనంతరం గ్రామ పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల భవనాల నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అప్పటి వరకు తరగతులను దగ్గరలోని ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో లేదా రైతు వేదికలో నిర్వహించాలని గ్రామ పెద్దలకు ప్రతిపాదించగా పరిస్థితులు అనుకూలంగా లేవని గ్రామస్తులు తెలిపారు. గత వారం పాఠశాలను సందర్శించిన కలెక్టర్ స్కూల్ ఆవరణ బురదమయంగా ఉందని, వెంటనే మొరం పోసి శుభ్రంగా ఉంచాలని ఆదేశించినా అధికారులు కనీసం స్పందించలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలలో సౌకర్యాలను మెరుగుపర్చాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కలామ్స్ ఫౌండేషన్ సభ్యులు బాషమియా, పరికి మధుకర్, అశోక్, స్వామి, ప్రశాంత్, కుమారస్వామి పాల్గొన్నారు.

మంత్రి సురేఖకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సభ్యులు

బోనాలకు ఏర్పాట్లు చేయాలని వినతి

కరీమాబాద్, జూలై 11: తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని బీరన్న స్వామి బోనాల వేడుకలకు ఏర్పాట్లు చేయాలని శ్రీబీరన్నస్వామి దేవస్థాన కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు గురువారం వారు దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పండుగకు ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

ఖిలావరంగల్‌లో రిజిస్ట్రేషన్లు చేయాలి

గతంలో మాదిరిగానే ఐనవోలు మండలంలోని స్థలాలు, ఇండ్ల రిజిస్ట్రేషన్లు ఖిలావరంగల్ కార్యాలయంలోనే జరిగేలా చొరవ చూపాలని ప్రజలు కోరారు. ఈ మేరకు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఐనవోలు మండలాన్ని హనుమకొండ జిల్లాలో చేర్చడం ద్వారా రిజిస్ట్రేషన్ల కోసం దాదాపు 30 కిలో మీటర్లు వెళ్లాల్సి వస్తున్నదన్నారు. తమ మండల పరిధిలోని రిజిస్ట్రేషన్లను ఖిలావరంగల్ కార్యాలయంలోకి మార్చాలని విజ్ఞప్తి చేశారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME & ADDRESS

★I, **MATTA SRUJANA REDDY, W/o. MATTA KARTHEEK REDDY,** R/o. H.No. 5-10-31, Kishanpura, Hanumakonda Dist., T.S., Have Changed My Name & Address as **MATTA SRUJANA, W/o. MATTA KARTHEEK REDDY,** R/o. H.No. 6-2-41, Kakaji Colony, Hanumakonda Dist., T.S.,
NTW-7704

VEHICLES FOR SALE

★TS03UB-5476 Akunuri Ashok TATA BOLT-P 2016, Auction Date: 13-07-2024, Venue:-Shriram Automall India Ltd., Warangal. Cont : Shriram Transport Finance Co. Ltd., H.No :4-316,4-317, 4-318, Ground Floor, Parkal, Warangal. Cell : 9704123166, 9989766426.
NTW-14482

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కాశీబుగ్గ: ఎంజీఎం దవాఖాన వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న డాక్టర్ వెంకటరమణ, ఖానాపురం: మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

జనాభా నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

అధిక జనాభా వల్ల కలిగే నష్టాలను వివరించాలి
ఆడపిల్లలను మగవారితో సమానంగా పెంచాలి
జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ

కాశీబుగ్గ, జూలై 11: సరైన సమయంలో గర్భధారణ, కాన్పుల మధ్య అంతరం తల్లీబిడ్డలకు క్షేమదాయకమని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం ఎంజీఎం దవాఖాన నుంచి ఐఎంఏ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం డీఎంహెచ్‌వో మాట్లాడుతూ అర్హులైన దంపతులు కుటుంబ నియంత్రణ పాటించాలని కోరారు. సమాజంలో అధిక జనాభా వల్ల కలిగే నష్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి మార్పు తీసుకురావాలని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి సూచించారు. అప్పుడే జనాభా నియంత్రణ సాధ్యమన్నారు. ముఖ్యంగా ఆడపిల్లల తల్లిదండ్రులు మగ పిల్లలతో సమానంగా చూడాలన్నారు. ఆడ, మగ అనే తేడా లేకుండా పెంచాలని కోరారు. జనాభా నియంత్రణ ప్రజల చేతుల్లోనే ఉందని, కొత్తగా వివాహం చేసుకున్న దంపతులు మొదటి బిడ్డ పుట్టిన తర్వాత రెండో కాన్పుకు రెండు నుంచి ఐదేళ్ల అంతరం పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ మెటర్నల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ డాక్టర్ పద్మశ్రీ, అడిషనల్ డీఎంహెచ్‌వో సుధీర్‌సింగ్, డాక్టర్ గోపాలరావు, అనిల్‌కుమార్, విజయలక్ష్మి, జన్ను కోర్నెలు, ఆశ కార్యకర్తలు, మెడికల సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, విశేష సేవలు అందించిన ఐదుగురు అధికారులకు ప్రశంసాపత్రాలతోపాటు జ్ఞాపికలు అందజేశారు. తర్వాత ఒక బిడ్డతో ఆపరేషన్ చేయించుకున్న దంపతులకు చెక్కులు పంపిణీ చేశారు.

ఆరోగ్య సుస్థిరత సాధించాలి

ఖానాపురం/నర్సంపేటరూరల్: ప్రపంచం ఆరోగ్య సుస్థిరత సాధిస్తేనే మానవ జీవితకాలం పెరుగుతుందని మెడికల్ ఆఫీసర్ జ్యోతి అన్నారు. మండలకేంద్రంలో పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జనన, మరణాల రేటు సమానంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రామలింగయ్య, కనకలక్ష్మి, వినోద, ప్రతిభ, భార్గవి, జ్యోతి, రమ్య పాల్గొన్నారు. అలాగే, నర్సంపేట మండలం లక్నేపల్లిలోని బాలాజీ ఫార్మసీ కళాశాలలో వేడుకలు జరిగాయి. చైర్మన్ డాక్టర్ అండ్ర రాజేంద్రప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జనాభా పెరుగుదల సమాజాన్ని చాలా ప్రభావితం చేస్తుందన్నారు. జనాభా పెరుగుదలను నియంత్రించాలని కోరారు.

వేంకటేశ్వరాలయానికి విచ్చేస్తున్న చినజీయర్‌స్వామి, కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రాచీన ఆలయాలను పరిరక్షించుకోవాలి

త్రిదండి చినజీయర్‌స్వామి

రాయపర్తి, జూలై 11: దేశవ్యాప్తంగా ఉన్న ప్రాచీన ఆలయాలు, ప్రార్థనా స్థలాలన్నింటినీ కాపాడుకుంటూ భావితరాలకు కానుకగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని త్రిదండి చినజీయర్‌స్వామి అన్నారు. వెంకటేశ్వరపల్లిలోని స్వయంవ్యక్త వేంకటేశ్వరస్వామి ఆలయ సమగ్రాభివృద్ధికి కృషి చేసిన వేదపండితుడు, దివంగత పురోహితుడు మోటుపల్లి రంగాచార్యుల విగ్రహాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ సన్నిధానంలోనే ప్రతి ఒక్కరికీ మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. సుమారు 700 ఏళ్ల చరిత్ర కలిగిన సన్నూరు ఆలయం ఓరుగల్లు జిల్లాకే తలమానికమన్నారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తల మండలి, అనువంశిక పూజారులు ఆరుట్ల రంగాచార్యులు, వెంకట రామకృష్ణమాచార్యులు, వెంకట రమణాచార్యులు, బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, జాటోత్ హమ్యానాయక్, రవీందర్‌రెడ్డి, మాచర్ల ప్రభాకర్, గోపాల్‌రెడ్డి, విక్రంరెడ్డి, సారయ్య, గోవర్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజావాణిని సమర్థవంతంగా నిర్వహించాలి

- **సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు**
- **పలు సమస్యలపై కలెక్టర్‌కు వినతులు**

ఖిలావరంగల్, జూలై 11: కలెక్టరేట్‌లో ప్రజావాణిని సమర్థవంతంగా నిర్వహించాలని గోపాలపురం, విద్యారణ్యపురికి చెందిన సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు కోరారు. ఈ మేరకు కలెక్టర్ సత్య శారదాదేవిని గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రతి సోమవారం ప్రజావాణికి వృద్ధులు, మహిళలు ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో వస్తున్నారని, వారి ఫిర్యాదులపై అధికారులు స్పందించడం లేదని తెలిపారు. అలాగే, ఎంజీఎం, ప్రభుత్వ ఆయుర్వేద దవాఖాన, సీకేఎం, ప్రాంతీయ కంటి, ప్రసూతి దవాఖానలు, ప్రభుత్వ క్షయ ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో వైద్యులు విఫలమవుతున్నారని, దీంతో రోగులు ప్రైవేటు దవాఖానలకు వెళ్తున్నారని చెప్పారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అసోసియేషన్ బాధ్యులు తీరాల యుగేంధర్, రవీందర్‌గౌడ్, యాదగిరి, శంకర్ తదితరులు ఉన్నారు. అలాగే, వినాయక చవితికి మట్టి గణపతి విగ్రహాలే వాడాలని మేడిన్ ఎన్‌జీవో ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రకాశ్, సుశాంత్, రాము పాల్గొన్నారు. అంతేకాకుండా ఎన్‌వోలకు ఏఈవోలుగా బాధ్యతలు అప్పగించాలని పీఆర్టీయూ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షురాలు కోలెపాక సంగీత, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్ ఉన్నారు. అలాగే, దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏవో శ్రీకాంత్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీఆర్ మోహన్, రాష్ట్ర కార్యదర్శి తిరువరంగం ప్రభాకర్, సోమయ్య, లక్ష్మారెడ్డి, కుమారస్వామి, మల్లయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శాలువా అందజేస్తున్న ప్రతినిధులు

ఖానాపురంలో గుంతల పూడ్చివేత

'నమస్తే' కథనానికి స్పందన

గుంతను పూడ్చివేస్తున్న జీపీ సిబ్బంది

ఖానాపురం, జూలై 11: మండలకేంద్రంలో వర్షాలకు రోడ్లపై ఏర్పడిన గుంతలను గురువారం గ్రామపంచాయతీ అధికారులు పూడ్చివేశారు. ఈ నెల 8న నమస్తే తెలంగాణలో 'చెరువులను తలపిస్తున్న గుంతలు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన తహసీల్దార్, జీపీ ప్రత్యేక అధికారి కిరణ్‌కుమార్ గుంతలను పూడ్చివేయాలని కార్యదర్శిని ఆదేశించారు. దీంతో కార్యదర్శి రెండో బస్టాండ్ సెంటర్‌లో ఏర్పడిన భారీ గుంతతో పాటు పెద్దమ్మగడ్డ రోడ్డుకు ఏర్పడిన పలు గుంతలను మట్టి, చూరతో పూడ్చివేయించారు. కార్యక్రమంలో కార్యదర్శి సుప్రజ, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిక్షణకు మొక్కలు నాటాలి

నర్సంపేట, జూలై 11: పర్యవరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటాలని నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్ పిలుపునిచ్చారు. పట్టణంలోని సీనియర్ సిటిజన్స్, రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో మినీ స్టేడియం ఆవరణలో గురువారం మొక్కలు నాటారు. ఒక మొక్క 5.30 లక్షల విలువైన ఆక్సిజన్ విడుదల చేస్తుందన్నారు. 6.40 లక్షల విలువైన భూసారాన్ని నేలకు అందిస్తుందని వివరించారు. చెట్లను నరికివేయడం తగదన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్లా మనోహర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, వనప్రేమి అవార్డు గ్రహీత గోక రామస్వామి, ఎంవీ రామారావు, గండి లింగయ్యగౌడ్, కోడం ఈశ్వరమూర్తి, లక్ష్మణ్‌బాబు పాల్గొన్నారు.

కొమ్మాలలో రైతుల పరస్పర ఫిర్యాదులు

గీసుగొండ, జూలై 11 : మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో సర్వే నంబర్ 28లో 30 గుంటల భూమి విషయంలో నెలకొన్న వివాదంపై ఇరువర్గాల రైతులు గురువారం పోలీస్‌స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. కొమ్మాలకు చెందిన బట్టుమేకల రాజయ్య తన భూమిలో రెండు నెలల క్రితం మక్కజొన్న, చిక్కుడు పంట సాగు చేశాడు. అదే గ్రామానికి చెందిన ప్రవీణ్, సతీశ్ బుధవారం రాత్రి ఆ పంటపై గడ్డి మందు కొట్టడంతో ఎండిపోయింది. దీంతో రాజయ్య ఫిర్యాదు చేశారు. ఆ భూమి తమదేనని ప్రవీణ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇరువర్గాల నుంచి ఫిర్యాదులు అందాయని ఎస్సై జానీపాషా తెలిపారు.

అప్పల్‌రావుపేటలో రేషన్ బియ్యం పట్టివేత

నెక్కొండ, జూలై 11: అప్పల్‌రావుపేటలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, సివిల్ సప్లయ్స్ అధికారులు గురువారం దాడులు నిర్వహించి కనకదుర్గ బిన్నీ రైస్ మిల్లులో 36.42 క్వింటాళ్ల రేషన్ బియ్యం, నూకలను సీజ్ చేశారు. తనిఖీల్లో విజిలెన్స్ సీఐ అనిల్, డీఎస్‌వో(సీఎస్) రాకేశ్, డీటీ కిరణ్, కానిస్టేబుల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పన్నుల విభాగం అధికారులతో సమీక్షిస్తున్న మేయర్ గుండు సుధారాణి

పన్నుల వసూళ్లలో పురోగతి సాధించాలి: మేయర్

వరంగల్, జూలై 11 : గ్రేటర్ కార్పొరేషన్ ఆర్థిక పరిపుష్టి కోసం పన్నుల వసూళ్లలో పురోగతి సాధించాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం కార్పొరేషన్‌లో పన్నుల వసూళ్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. గత ఏడాదితో పోలిస్తే పన్నుల వసూళ్ల శాతం తగ్గాయని, పెరుగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఏడాది నీటి పన్నుల వసూళ్లు 70 శాతం ఉండేదని, ఈ ఏడాది కేవలం 40 శాతం మాత్రమే వసూళ్లు జరిగాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. 10 లక్షల జనాభా ఉన్న నగరంలో కేవలం 700 కమర్షియల్ నల్లా కనెక్షన్లు ఉండడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కమర్షియల్ నల్లా కనెక్షన్లను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. నూతన అసెస్‌మెంట్లను గుర్తించి బల్దియా ఆదాయాన్ని పెంచాలన్నారు. నగరంలో ఖాళీ ప్లాట్లను గుర్తించి పన్నులు విధించాలన్నారు. మున్సిపల్‌కు చెందిన కాంప్లెక్స్‌లలో అద్దెలను సరిగా వసూళ్లు చేయాలని సూచించారు. సీజీజీలో ఉన్న సాంకేతిక లోపాన్ని త్వరగా పరిష్కరించేలా చూడాలన్నారు. అనధికారిక భవనాలకు ఇంటి నంబర్లను కేటాయించొద్దని ఆదేశించారు. సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, డిప్యూటీ కమిషనర్ రవీందర్, రెవెన్యూ అధికారులు సుదర్శన్, యూసుఫొద్దీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరంగల్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా హేమసుందర్‌రెడ్డి

వరంగల్ లీగల్, జూలై 11 : వరంగల్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు సహాయ ప్రభుత్వ ప్లీడర్‌గా వెలపాటి హేమసుందర్‌రెడ్డిని నియమిస్తూ వరంగల్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. తాత్కాలిక ఏర్పాటుపై వీరిని నియమించినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా కోర్టు, హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న ఆయనను గుర్తించి ప్రభుత్వం ఈ నియామకం చేపట్టింది. కింది స్థాయి కోర్టులను లోయర్ కోర్టుగా సంబోధించకుండా ట్రయల్ కోర్టుగా సంబోధించాలని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దృష్టికి తీసుకువచ్చి అందరి దృష్టిని ఆకర్షించిన హేమ సుందర్ రెడ్డి బహుభాషా కోవిదుడిగా చిరపరిచితులు. ఆయన నియామకంపై పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

వరంగల్ లీగల్, జూలై 11: రాష్ట్రంలో రోజురోజుకూ న్యాయవాదులపై దౌర్జన్యానికి పాల్పడుతున్న పోలీసుల తీరుకు నిరసనగా వరంగల్, హనుమకొండ కోర్టులన్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించారు. కోర్టు గేటు ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. భద్రాచలంలో న్యాయవాదికి బేడీలు వేసి అవమానపరిచిన పోలీసులు, వరంగల్‌కు చెందిన న్యాయవాదిని అకారణంగా రోడ్డుపై అటకాయించి అనుచితంగా ప్రవర్తించారని, సిద్దిపేటలో హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ ఆర్డర్‌తో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన నిందితుడిని అదుపులోకి తీసుకొని హైకోర్టు ఉత్తర్వులను బేఖాతర్ చేసి న్యాయవాదితో దురుసుగా ప్రవర్తించి అతడి మొబైల్‌ను ధ్వంసం చేయడంపై న్యాయవాదులు నిరసన చేపట్టారు. ఇప్పటికైనా పోలీసులు తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

మెయిన్స్ పరీక్షకు ఉచిత శిక్షణ

ఖిలావరంగల్, జూలై 11: తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్, మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన మైనార్టీ అభ్యర్థులకు గ్రూప్-1 మెయిన్ పరీక్ష కోసం ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డీ సౌజన్య తెలిపారు. ఆసక్తి ఉన్న అర్హులు ఈ నెల 19 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ నెల 20 నుంచి హైదరాబాద్‌లోని తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 040-23236112 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీపీ

గంజాయి నియంత్రణకు సమన్వయంతో పని చేయాలి: సీపీ

సుబేదారి, జూలై 11: యువత గంజాయి బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండలోని పోలీసు కమిషనరేట్‌లో గంజాయి నియంత్రణపై సమావేశం నిర్వహించారు. వరంగల్‌లో గంజాయి రవాణా, అమ్మకాలు, వినియోగించే ప్రాంతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయి స్మగ్లర్లపై నిఘా పెట్టాలన్నారు. గంజాయి నియంత్రణలో నార్కోటిక్ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీలు జితేందర్‌రెడ్డి, మధుసూదన్, సైదులు, దేవేందర్‌రెడ్డి, తిరుపతి, భీమ్‌శర్మ, డేవిడ్‌రాజ్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న నిర్వాహకులు

మహిళలకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ

కాశీబుగ్గ, జూలై 11: వరంగల్ 19వ డివిజన్ సొసైటీ కాలనీలోని స్వశక్తి కమిటీ హాల్‌లో మహిళలకు బ్యూటిషన్ కోర్సును గురువారం ప్రారంభించారు. మహిళలు స్వశక్తితో అన్ని రంగాల్లో రాణించి పలువురికి ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలకు 45 రోజులపాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహాజనని సంస్థ అధ్యక్షుడు వడ్డేపల్లి మాధవి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆడెపు స్వప్న పాల్గొన్నారు.

లక్ష్మి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న రాకేశ్‌రెడ్డి

బాధిత కుటుంబానికి రాకేశ్‌రెడ్డి పరామర్శ

ఖానాపురం, జూన్ 11: మనుబోతులగడ్డకు చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు తేజావత్ శ్రీకాంత్ నానమ్మ లక్ష్మి(80) అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి గ్రామానికి చేరుకొని లక్ష్మి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మాజీ సర్పంచ్ సోమయ్య, సొసైటీ డైరెక్టర్ ఆబోత్ అశోక్, షేక్ మస్తాన్, మీరాజ్, ఏషబోయిన పురుషోత్తం యాదవ్, బానోత్ ఈర్య పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కాశీబుగ్గ, జూలై 11: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ 19వ డివిజన్ ఓసిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎస్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వరంగల్, ఖిలా వరంగల్ మండలాల పరిధిలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ చెక్కులు అందిస్తున్నట్లు చెప్పారు. సుమారు 367 మందికి రూ. 3,76,42,572 విలువైన సీఎంఆర్ఎస్, కల్యాణలక్ష్మి చెక్కులు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారదాదేవి, తహసీల్దార్ ఇక్బాల్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పేదింట్లో పెళ్లికి కల్యాణలక్ష్మి అండ

కరీమాబాద్: ఉద్యమనేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి పథకం పేదింట్లో ఆడబిడ్డల పెళ్లికి అండగా నిలుస్తున్నదని కార్పొరేటర్ పల్లం పద్మ అన్నారు. డివిజన్‌లోని లబ్ధిదారులకు గురువారం ఆమె కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మాజీ కార్పొరేటర్ పల్లం రవి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ